మమత

స్కూలు బస్సు దిగి ఉసూరుమంటూ మెట్లెక్కి ఇంటి తలుపు తట్టాడు రవి. తలుపు తెరిచిన సుభద్రమ్మగారు రవిని ఎత్తుకుని ముద్దులాడారు. కానీ అతను ఆవిడ చేతులలోంచి జారిపోయి కింద చతికిలబడి గట్టిగా ఏడవడం మొదలెట్టాడు. అంత వరకు అణుచుకున్న దుఃఖం ఇల్లు చేరడంలోనే పైకి వెల్లుబికింది. సుభద్రమ్మగారికి అంతా అయోమయ మయిపోయింది. రోజూ నవ్వుతూ, తుళ్ళుతూ, సంతోషంగా ఇంటికి వచ్చి ఎంతో ఉత్సాహంగా స్కూలులో జరిగిన సంగతులు పూసగుచ్చినట్లుగా చెప్పి, అందరినీ నవ్వించే రవి ఆ రోజున ఇంటికి వస్తూనే ఏడుపు లంకించుకోవడంతో ఆవిడకు చాలా బాధ కలిగింది.

"ఏమైంది, రవీ? ఎందు కేడుస్తున్నావు?" రవి ఎగసిపడ చూర్యాసుగా ఎడ్చేస్తూ అడుగుతూ అడిగారు సుభద్రమ్మగారు.

ఒక పక్కన చెక్కిళ్లపైన ధారగా కారే కన్నీటిని తుడుచుకుంటూ ఏదో చెప్ప ప్రయత్నించాడు రవి. కానీ వెక్కిళ్లు అడ్డుపడ్డాయి.

"ఎందుకు, బాబూ, అంతగా ఏడుస్తావు? ఏం జరిగిందో చెప్పకపోతే నా కెలా తెలుస్తుంది? చెప్పు. మీ మాస్టారైనా ఏమన్నా అన్నారా?"

అడ్డంగా తల ఊపాడు రవి. రెండు చేతులతోనూ గట్టిగా కళ్ళు నులుముకోసాగాడు. ఏడుపు నెమ్మదిగా దిగమింగ ప్రయత్నిస్తూ ఏదో చెప్పబోయి మళ్ళీ ఏడ్చేశాడు గట్టిగా ఒళ్ళో తల దాచుకుని. ఏమి జరిగిందో చెప్పకుండా అంతలా ఏడ్చే రవిని చూస్తే కొంచెం విసుగు పుట్టింది ఆవిడకు, తానంతా అంత ప్రేమగా చూచుకునే రవిని అంత గట్టిగా ఏడ్చేంత బాధ విషయ మేమై ఉండవచ్చునా అని.

"అసలేం జరిగిందో చెప్పు, బాబూ. అలా ఏడిస్తే ఎలా? మా రవి చాలా మంచివాడు. ఊరికే అలా ఏడవ కూడదు. తప్పు. చెప్పు, మరి. ఏం జరిగిందో చెప్పు. ఎవరేనా కొట్టేరా?" రవి లేత చెక్కిళ్లపై ముత్యాల ధారలా కారే కన్నీటిని తుడుస్తూ అనునయంగా అన్నారు సుభద్రమ్మగారు.

"రాజు కొట్టేడు, నాన్నమ్మా, గట్టిగా ఈ చెంప మీద" అంటూ దుఃఖాన్ని ఆపుకుంటూ ఎడమ చెంపను చూపెట్టాడు రవి.

"పోన్లే, బాబూ. ఆమాత్రం దానికి ఇంతగా ఏడవ కూడదు. లే. లేచి బట్టలు మార్చుకో. పద." రవి చెంపను సున్నితంగా నిమురుతూ అన్నారావిడ.

"ఏం రవీ, ఎందు కేడుస్తున్నావు?" అప్పుడే వచ్చిన మంజుల ప్రశ్నించింది. రవి నాన్నమ్మ వంక చూశాడు కళ్ళు నులుముకుంటూ.

"వాడిని రాజు కొట్టాటడమ్మా. అందుకని అదేపనిగా ఏడుస్తున్నాడు" అని కూతురితో చెప్పి, "లే, బాబూ. ఏడవకు మరి" అంటూ అతని వీపుకు కట్టి ఉన్న పుస్తకాల సంచీ బెల్టులు విప్పారు సుభద్రమ్మగారు.

రవిని ఎత్తుకుని ముద్దులాడుతూ అంది మంజుల:

"అలా ఆడపిల్లలా ఏడుస్తావా? ఛ. ఛ. తప్పుకదూ. మా రవి చాలా మంచి వాడు. ఊరికినే అలా ఏడవకూడదు. ఏదీ నవ్వు."

కానీ రవి నవ్వలేదు. కళ్ళు నులుముకోవడమూ మానలేదు. మంజుల పక్కనే ఉన్న సోఫాలో కూర్చుని, రవిని ఒడిలో కూర్చోబెట్టుకుని "ఏడవద్దు, రవీ. ఇలా చూడు. నువ్వేడిస్తే నాకూ ఏడుపొస్తుంది, మరి. అసలేం

జరిగిందో చెప్పు. ఊఁ! చెప్పు, మరి." లాలనగా అంది.

"మరే . . . నా రబ్బరు . . . కనబడలేదు . . . అందుకని . . . వాడి రబ్బరు . . . వాడి రబ్బరు తీసుకుంటే . . . కొట్టేడు."

"అదేం? నువ్వు రాజును అడిగి తీసుకోలేవా?"

అడ్డంగా తల ఊపాడు రవి.

"మరి, అలా చెప్పకుండా తీసుకుంటే కొట్టరూ? ఎవరి వస్తువయినా తీసుకునేటప్పుడు మొదట వాళ్లని అడగాలని చెప్పలేదూ?"

ఇంటి కప్పెగిరిపోయేలా మళ్లీ ఏడుపు మొదలు పెట్టాడు రవి.

"అదేమిటే, నువ్వు మరీ చిన్నపిల్లలా వాడిని ఇంకా ఏడిపిస్తున్నావు? ఏదో సర్ది చెప్పాలి కాని" అంటూ రవిని సోఫాలో తన పక్కగా కూర్చోబెట్టుకుంటూ, "సర్లే, మనం రాజుని కొడదాం గానీ అసలేం జరిగిందో మొదట చెప్పు" అని అడిగారు సుభద్రమ్మగారు.

రాజును కొడదామనగానే రవికి కొంచెం ధైర్యం వచ్చింది. ఒకసారి బిక్కు బిక్కుమంటూ మంజులకేసి చూశాడు. సుభద్రమ్మగారి వైపు తిరిగి,

"నా రబ్బరేమో ఎక్కడో పోయింది. అందుకని వాడి రబ్బరు తీసుకున్నాను."

"మరి, వాడితో చెప్పి తీసుకోకపోయావూ?"

"వాడు లేడు, నాన్నమ్మా." విసుగ్గా అన్నాడు రవి.

"ఎక్కడి కెళ్లాడేం?" మంజుల ప్రశ్నించింది నవ్వుతూ.

"వాడేమో మంచినీళ్లు తాగడాని కెళ్లేడు. అందుకని వాడి సంచీ తెరిచి నేనే తీసుకున్నా. అంతలో వాడొచ్చి 'నాకు చెప్పకుండా నా వస్తువెందుకు తీశావురా? నాకు తెలీకుండా ఇంటికి పట్టుకెళ్దామనుకున్నావేంటి?' అని గట్టిగా కొట్టేడు" అని మళ్లీ ఏడుపు లెంపతడుముకున్నాడు రవి.

"నాకు నెప్పేసి 'అమ్మా' అంటే, 'నీకు అమ్మకర్కడిదిరా? నువ్వెంత మొత్తుకున్నా మీ అమ్మ రాదులే' అని గట్టిగా రబ్బరు లాగేసుకున్నాడు చేయి నలిపేసి."

ఎప్పుడో నలిగి నొప్పి లగ్గిపోయిన చేయి చూసుకుంటూ మళ్లీ ఏడవసాగాడు రవి. సుభద్రమ్మగారి హృదయం గతుక్కుమంది. రాజు అన్న మాటకు మంజుల హృదయం కూడా గాయపడింది.

"పోన్లే, రవీ. ఇంకెప్పుడూ వాడి వస్తువులు తీయ్యకు. నీకు అంతకన్నా మంచి రబ్బరు కొనిస్తాలే. వాడిమాటలేమీ నువ్వు బాధపడ చేయకు. ఏడ, కాళ్లూ చేతులూ కడుక్కుందువుగాని" అంటూ బాత్రూం మేజోళ్లూ విప్పి శుభ్రం పెట్టి అతని చేయి పట్టుకుని నడిపించుకు వెళ్లింది మంజుల. మంత్రముగ్ధుడులా ఆమె నడిపించిన వైపు వెళ్లాడు రవి.

సుభద్రమ్మగారి మనస్సంతా వికలమైపోయింది. రవిని ఎంతగా తల్లిలోటు లేకుండా పెంచాలన్నా ఆయనకు ఎదురు దెబ్బ తగులుతూనే ఉంటుంది. ఇంట్లో ఉన్నంతసేపూ రవిని అంతా ఎంతో అల్లారుముద్దుగా చూసుకుంటారు. కానీ బయటమాత్రం తోటికుర్రాళ్లు ఏడిపించడం తప్పదు. 'తల్లి ఉన్న వాళ్లకు లేనివాళ్ల మనసెలా తెలుస్తుంది?' నిట్టూర్చారు సుభద్రమ్మ గారు. అయినా చిన్న పిల్లలకు ఇంకొకళ్ల మనసులూ, మనస్తత్వాలూ అర్థంచేసుకుని మాట్లాడే జ్ఞానం

మగవాడిలో ఎన్ని లోపాలు ఉన్నా, ఎంతటి అపకారానికి ఒడిగట్టినా క్షమించగల శక్తి స్త్రీకి ఉంది. మగవాడి బలహీనత ఎంత గొప్పది అయినా దానిని స్వప్రయోజనానికి వినియోగించుకోవాలని స్త్రీ ఎన్నడూ కోరదు. పురుషుని జాతి దలుస్తుంది. ప్రేమిస్తుంది కూడా. లేకపోతే మానవజాతి చరిత్ర మరొక విధంగా పరిణమించి ఉండేది.

ఎక్కడిదని పరిపెట్టుకున్నా రావిడ. మెల్లిగా లేచి లోనికి వెళ్లి రవికోసం టిఫిన్ పట్టుకునవచ్చా రావిడ.

రవి కాళ్లు, చేతులు, ముఖం శుభ్రంగా కడిగి, బట్టలు మార్చి, తల దువ్వి, ముఖానికి పౌడరు అద్దింది మంజుల, రవి ముఖమంతా ఎర్రగా కందగడ్డలా తయారయింది ఏడ్చినందువలన. కళ్లు ఉబ్బిపోయాయి బాగా మలిమినందువలన. నాన్నమ్మ ఇచ్చిన ఉప్మా తింటూ, "అత్తయ్యా, నాకు అమ్మ లేదా?" అని అడిగాడు రవి.

మంజుల ముఖం వాడిపోయింది. తానింకా ఎంత కాలం ఆ అమాయిక హృదయాన్ని మభ్యపెట్టాలో అని ఆలోచించసాగింది.

"లేదా?" మళ్లీ అడిగాడు రవి రెట్టించి.

"లేకేం? ఉందని చెప్పాగా ఇదివరకే." నవ్వడానికి ప్రయత్నిస్తూ అంది మంజుల.

"మరి, రాజేం లేదన్నాడు?"

"వాడి మొహం. వాడికేం తెలుసు? మనింట్లో ఎప్పుడూ కనబడదు కాబట్టి అలా అన్నాడేమోలే. వాడి మాటలు ఖాతరు చెయ్యద్దన్నానా. మళ్లీ 'రాజు', 'రాజు' అంటా వెందుకు?" మాట మార్చ ప్రయత్నించింది మంజుల.

"అయితే అమ్మ ఎక్కడుంది?" అంది జెట్ విమానంకన్నా వేగంగా అమ్మని గురించి ఆలోచించే బుర్ర.

"అమ్మ దేవుడి దగ్గిర ఉంది కానీ, నువ్వు మొదట ఉప్మా త్వరగా తినెయ్యి."

"ఉప్మా త్వరగా తింటే అమ్మ వస్తుందా?"

ఏడవాలో, నవ్వాలో బోధపడలేదు మంజులకు. నవ్వుతూనే "నువ్వు రోజూ శుభ్రంగా పెట్టిందంతా తినేసి, బడికి వెళ్లి పెద్ద చదువులు చదివి, నాన్నలా డాక్టరు అయితే అప్పుడు వస్తుం దమ్మ నిన్ను చూడడానికి." అప్పటికి అమ్మ ఎక్కడికి వెళ్లిందో తెలిసే జ్ఞానం రవి కెలాగో వస్తుంది కదా అని, వస్తుతానికి అతనికి ఇలా ఆశ కల్పించింది.

"అప్పుడు తప్పక వస్తుందా?" అమాయికంగా ప్రశ్నించాడు రవి.

"తప్పకుండా" హామీ ఇచ్చింది మంజుల.

రవిముఖం వేయి విద్యుద్దీపాల్లా వెలిగింది. ఎంతో ఉత్సాహం వచ్చింది. గబగబా ఉప్మా తినడం ముగించాడు. తరవాత ఇద్దరూ కలిసి పెరట్లోకి వెళ్లి బంతితో ఆడుకున్నారు కాస్సేపు. రవిని ఆటలతో, పాటలతో మరిపించి సరదాగా ఉంచుతుంది మంజుల. అమ్మలేని రవిని చూస్తే ఆమె హృదయం ఆర్ద్రమవుతుంది పాలబుగ్గల పసిపాపలంటే ఎంతో ఇష్టం. ముద్దు లొలికించే రవిని చూసి ముచ్చటపడుతుంది. చిలక పలుకులవంటి రవి మాటలు వింటూంటే ఆమెకు తెలియకుండానే కాలం గడిచిపోతుంది.

ఆనుపత్రినుండి వచ్చిన రజనీకాంత్ బట్టలు మార్చుకుని, కాళ్లు కడుక్కోవడానికి పెరట్లోకి వెళ్లాడు. తండ్రిని చూడడంతోనే రవి ఆట మధ్యలో వదిలేసి పరిగెత్తి వెళ్లి తండ్రి కాళ్లను చుట్టేశాడు. రజనీకాంత్ అతన్ని ముద్దుపెట్టుకుని, "ఆడుకుంటున్నావా? వెళ్లి ఆడుకో" అంటూ కాళ్లు కడుక్కున్నాడు.

కాని రవి కదలలేదు. రజనీకాంత్ కాళ్లు కడుక్కోగానే తానూ కాళ్లు కడుక్కుని అతని చేయి పట్టుకుని లోపలికి వెళ్లాడు, వెనక్కి తిరిగి తిరిగి మంజులకేసి చూస్తూ. మంజుల లోపలికి వెళ్లి బంతి గూట్లోపెట్టి డ్రాయింగ్ రూంలోకి వచ్చింది.

అప్పటికే డ్రాయింగ్ రూం చేరిన రవి కళ్లు ఒక్కసారిగా గది అంతా కలయజూశాయి. ఎక్కడా తండ్రి తనకోసం ఏమీ తెచ్చినట్లుగా కనబడలేదు. మంజులవంక చూశాడు. మంజుల నవ్వుతూ, "ఏమిటి వెతుకుతున్నావ్?" అంది.

రవి తండ్రివంక చూసి నవ్వాడు అర్థరహితంగా. రజనీకాంత్ నవ్వుతూ రవిని అమాంతం లేవనెత్తి పైకెగరవేసి అందుకుని, ముద్దుల వర్షం కురిపిస్తూ సోఫాలో కూర్చుని రవిని ఒడిలో కూర్చోబెట్టుకుని, "మంజూ! నా గదిలో బిస్కెట్ పాకెట్ పెట్టేను. పట్టుకురా" అన్నాడు.

రవి ముఖంలో నిజంగా రవిలేమే తొంగిచూసింది. సంతోషం పట్టలేక తండ్రి గుండెలో తల దాచుకున్నాడు. రవి చుట్టూ చేతులు వేసి ఏదో తెలియని ఆనందాన్ని అనుభవించసాగాడు రజనీకాంత్.

మంజుల రావడంతోనే తండ్రి చేతిపట్టు విడిపించుకుని పొట్లంకేసి చూశాడు రవి. మంజుల రవి చేతికి ఇస్తున్నట్లుగా అంతంత దూరంనుండే అందించినట్లుగా చేసి రజనీకాంత్ చేతిలో పెట్టింది. అతను నవ్వుతూ పొట్లం మాతి చింపి అందించాడు. ఎంతో ఆనందంతో పొట్లాన్ని రెండు చేతులతోనూ భద్రంగా పట్టుకున్నాడు రవి. పొట్లం పట్టుకుని లేనా, దూనా అన్నట్లుగా తండ్రికేసి చూశాడు.

"తిను" అన్నాడు రజనీకాంత్ నవ్వుతూ.

ఒక బిస్కెట్ తీసుకు తిన్నాడు రవి. అది అయిపోగానే రెండవ బిస్కెట్ తీసుకు తినబోయేటంతలో, "అన్నీ వీకేనా?" అని చిలిపిగా ప్రశ్నించాడు రజనీకాంత్ చిన్నపిల్లాడిలా.

తాను తినబోయిన బిస్కెట్‌ను తండ్రి నోటిదగ్గిర పెట్టాడు రవి. రజనీకాంత్ బిస్కెట్ కొరుకుతుంటే కాఫీ కప్పులో ప్రవేశించిన సుభద్రమ్మగారు ఆ దృశ్యాన్ని చోద్యంగా తిలకిస్తూ, "మా బాబే!" అంటూ రవిని ముద్దులాడి కిందికి దింపి, రజనీకాంత్ చేతికి కప్పును అందించారు. తండ్రి చేతికి బిస్కెట్ ఇచ్చేశాడు రవి.

"మరి, అత్తయ్యకో?" ప్రశ్నించాడు రజనీకాంత్.

ఒక బిస్కెట్ తీసి మంజుల కిచ్చాడు రవి. మంజుల అది పుచ్చుకుని సోఫాపై కూర్చుంటూ తన పక్కనే రవినికూడా కూర్చోమ్మంది.

బద్ధి తారకేశ్వరి

కాఫీ చప్పరిస్తూ రవివంక చూస్తూ, "వాడి కళ్లలా ఉబ్బి ఉన్నాయేం? ఏడ్చాడా?" అని ప్రశ్నించాడు రజనీకాంత్.

మంజుల ఊరుకుంది. రవికి ఏడుపు రాబోతూంది. సుభద్రమ్మగారే జవాబిచ్చారు.

"వాడు రాజుకు చెప్పకుండా రబ్బరు తీసుకున్నందుకు వాడు కొట్టాడట. వీడికి నొప్పివేసి 'అమ్మా' అంటే, 'నీకు అమ్మెక్కడిదిరా! నువ్వెంత మొత్తుకున్నా మీ అమ్మ రా' దన్నాడట. అందుకని ఏడ్చి ఏడ్చి మా ప్రాణాలు తీసేశా డింతవరకూ."

రజనీకాంత్ హృదయం కెలికినట్లుగా అయింది. రవివంక చూశారు. రవి కళ్లలో ముత్యాల్లాంటి రెండు బిందువులు రాలనా, వాసనా అంటూ నిలిచి, తండ్రి చూడ్డంతోనే రాలి పడ్డాయి. సగం తాగిన కాఫీ కప్పును ముందున్న బల్లపై పెట్టేసి మారు మాటాడ కుండా తల వంచుకుని వెళ్లిపోయాడు తన గదిలోకి రజనీకాంత్.

'ధ. పాడుమనిషిని. ఇంటికి వచ్చిన కొడుకుకు కాఫీ అయినా పట్టకుండా చేశాను? అనాలోచితంగా అన్న మాటలకు మనసులోనే బాధపడుతూ, కాఫీకప్పు తీసుకుని లోపలికి వెళ్లిపోయారు సుభద్రమ్మగారు బాధగా.

ఒక్కసారిగా వాతావరణం విషాదమయం కావడంతో బాధపడింది మంజుల. రవి కళ్లు తుడుస్తూ, "ఎప్పుడో అయిపోయిందానికి మళ్లీ ఏడుస్తావా? తప్పుకదూ? ఏదీ నవ్వు" అంది.

హాయిగా నవ్వాడు రవి. ఆహ్లాదంగా అనిపించింది మంజులకు.

* * *

ఎనిమిది గంటలకు భోజనాలు ముగించి చదువు దగ్గర కూర్చున్నారు మంజుల, రవి. బి. ఎ. ఆఖరు సంవత్సరం చదువుతూన్న మంజుల ఎకనామిక్స్ పుస్తకం తెరిచి చదువుతూంది. రవి ఏదో హోంవర్కు చేసు కుంటున్నాడు. వ్రాసుకుంటున్న వాడల్లా హఠాత్తుగా తల ఎత్తి,

"అత్తయ్యా, నా పుట్టిన రోజెప్పుడు?" అన్నాడు.

తల పైకెత్తి రవి ప్రశ్న విన్నది మంజుల. గోడ వైపు చూస్తూ రోజులు లెక్కించి,

"ఇంకా పదహారు రోజులుంది" అని చెప్పింది.

"ఒకసారి నా బట్టలు చూసుకుంటాను" అనిగాడు రవి.

"మొదట చదువుకో. రోజూ చూసుకుంటున్న బట్టలేగా. తరవాత చూసుకోవచ్చులే. అవి ఎక్కడకూ పోవు. భద్రంగా అలమారులో ఉన్నాయి." మళ్లీ పుస్తకంలో తల దూర్చింది.

రవి నిరుత్సాహపడ్డాడు. పెన్సిల్ గడ్డంకింద ఆన్చి, కళ్లెత్తి మంజుల వైపు చూశాడు. ఆమె చదువు కుంటూంది. ప్రక్కనే ఉన్న అలమారుకేసి చూశాడు. కళ్లు మిలమిలలాడేయి. మళ్లీ మంజుల కేసి చూశాడు. అంత పొడుగుంటే ఎంత బాగుండు ననుకున్నాడు. అలమారు తాళం అందదని బాధపడ్డాడు. అంతలో చటుక్కున మెరుపువంటి ఆలోచన తట్టింది. బాగ్‌లోంచి అట్ట చిరిగిపోయిన పుస్తకం తీసి మంజు లకు చూపెడుతూ,

"దీని అట్ట చిరిగిపోయింది" అని జాలిగా ముఖం పెట్టాడు.

కోపం వచ్చింది మంజులకు. తాను దగ్గిర కూర్చోక పోతే చదవడు. కూర్చుంటే తనను చదవనీయకుండా ఏవో వేషాలు.

"తరవాత వేసి ఇస్తాలే. అందాకా అక్కడ ఉంచు." పుస్తకం పుచ్చుకుని బల్లమీద ఒక పక్కగా పెట్టింది.

చదువుకుంటూన్న మంజులవంక అలాగే గుడ్లప్ప గించి చూడసాగాడు రవి. కాస్సేపటికి ఇటు తిరిగిన మంజులకు తనవేపే జాలిగా చూస్తూన్న రవి కన బడ్డాడు. జాలి వేసింది ఆమెకు. సున్నితంగా రవి గులాబి బుగ్గలు నిండి,

"గడుగ్గాయి" అంది, లేచి నిలబడుతూ.

కుతూహలంగా ఆమెనే చూడసాగేడు రవి. వంకే. జి, సెయింట్ ఆండ్రూస్ కిండర్ గార్డెన్ స్కూల్‌లో అని వ్రాసి అతికించింది. రవి తెచ్చిన డబ్బా లోపలపెట్టి అలమారు తాళం వేసింది.

"ఈ పుస్తకంలో ఏమీ వ్రాయలేదేం?" ప్రశ్నిం చింది మంజుల. "వ్రాయడం మొదలపకుండానే అట్ట చిరిగిపోయిందా?"

ఏమీ మాట్లాడకుండా అటుగా వెళుతున్న సుభ ద్రమ్మ గారి వంక చూశాడు రవి. ఆవిడ లోపలికి వచ్చి,

"ఏం బాబూ, బాగా చదువుతున్నావా? రానివి అత్తయ్య నడుగేం" లంటూ రవి చిన్నారి బుగ్గపై ముద్దు పెట్టుకుని కొడుకు గదిలోకి వెళ్లారు. రజనీ కాంత్ ఏదో మెడికల్ జర్నల్ తిరగేస్తున్నాడు, కుర్చీలో కూర్చుని. ప్రక్కనే ఉన్న కుర్చీలో కూర్చుంటూ సంభాషణ ప్రారంభించారు సుభద్రమ్మగారు.

బారల తీరులు

ఫోటో — సి. ఎస్. రావు (భోపాల్)

నున్న తాళం చెవుల గుత్తి తీసుకుని అలమారు తెరిచింది మంజుల. ఒక్క ఉదుటున ఆమెను చేరుకున్నాడు రవి. బ్రౌను పేపరు తీసి తలుపు ముయ్యబోతుంటే,

"బట్టలు" అనిసణిగాడు రవి, ఆమె కుచ్చెళ్లు పట్టుకు వేళ్లాడుతూ.

"అదన్నమాట సంగతి. మరి దొంగవేషా లెందుకు?" అంటూ లోపలినుంచి ఒక అట్ట డబ్బా తీసి ఇచ్చింది. రవి ఎంతో ఆనందంగా దాన్ని పట్టుకుని నేలమీద పెట్టి, పక్కనే కూర్చుని విప్పాడు. లోపల ఒక కవరులో ఉన్నాయి బట్టలు. వాటిని తీసి కాస్సేపు ఆనందంగా చూసుకుని మురిపెం తీరగానే మంజులకు తెచ్చి ఇచ్చాడు భద్రంగా డబ్బాలో పెట్టి. అప్పటికి మంజుల పుస్త కానికి అట్టవేసి, లేబిల్‌పై 'పి. వి. రవికాంత్, లోయర్

"రవిని అమ్మ లేదని అంతా అంటే నీకే పట్టనట్లుగా ఊరుకుంటావేం?"

"ఊరుకోక ఏం చేయను?" తల పైకెత్తి ముఖం చిట్లిస్తూ అన్నాడు రజనీకాంత్. ఆ ఉపోద్ఘాతం ఏదో ఉపన్యాసానికి దారితీస్తుందని అతనికి తెలుసు. తిరిగి జర్నల్ చదవసాగాడు. కానీ, చదువుతున్నది బుర్ర కెక్కడం లేదు. అమ్మ చెబుతూన్న సంగతులుమాత్రం బాగా చెవి కెక్కుతున్నాయి.

"రవికి అమ్మంటూ ఎవరో ఒకరు ఉండకపోతే ఎలా, బాబూ. మేము కలకాలం నిన్ను కాచుకుంటూ ఉంటామా? నేనా ఎలాగో ముసలిదాన్నయి పోతున్నాను. మంజుల చదువు పూర్తి అయితే పెళ్లయి అత్తవా రింటికి వెళ్లిపోతుంది. నా సంగతి ఇవాళ, రేపా

అన్నట్లుగానే అవుతుందనుకో. నేను పోతే ఈ ఇంటి పిక అవ దిక్కుంటూ ఉందవమ్మా? అప్పుడు రవి బాధ్యత చూసేదెవరు? నీవా నీ పనిమీదే ఉంటావు. నీకు తీరిక చిక్కదు. ఇక రవి మంచిచెడ్డలను చూసుకునే బాధ్యత కూడా నీమీ దెలా వేసుకుంటావు? ఎన్నాళ్లని ఇలా మళ్లీ పెళ్లి చేసుకోనని మండుపెట్టు పడతావు? ఏదో ఒకటి తేల్చెయ్యి.''

''ఇప్పు డిప్పుడ రవికి వచ్చిన లోటేమిటనమ్మా? మంచిమంచి పెళ్లి రానిలే చూసుకుందాం.'' మాట మార్చ ప్రయత్నించాడు రజనీకాంత్. దాచుకోవాలనుకుంటున్న దుఃఖం పాపు ఖులా ఎగసి రాబోతూంది.

''అది కాదు, బాబూ. నువ్వు రావాలనుకున్నప్పుడల్లా మంచి సంబంధాలు వస్తాయా? సామ్రాజ్యలుగారి అమ్మాయి బి. ఎ. పాసయింది. అందంగా ఉంటుంది. బుద్ధిమంతురాలు కూడాను. నీకు ఆ అమ్మాయి నిన్నా లని ఎంతో ఉబలాట పడుతున్నారు.'' విషయాన్ని కదిలించబోయారు సుభద్రమ్మగారు.

''వాళ్లే ఏమిటి? కట్నం పుచ్చుకోకుండా డాక్టరు అల్లుడవుతాడంటే ఎవరు మాత్రం ఉబలాట పడరు?''

''అలా అంటా వెందుకు? వాళ్లేం కట్నం మీవ్వ మంటారా, మనం వద్దంటాడే తప్ప. వాళ్లకు ఉబ్బుకునేమాత్రం ఏమి కొదవ! కావాలంటే వాళ్ల వాళ్లమ్మాయికి మంచి సంబంధమే తెచ్చుకోగలరు. నీవా బుద్ధిమంతుడివి, ఊళ్లో ఉన్న సంబంధం అని గానీ . . .'' మాటలు మధ్యలో ఆపి, కొడుకు ముఖం లోకి ప్రశ్నార్థకంగా చూశా రావిడ. అతనిలో ఎటువంటి చలనం లేదు.

''బాగా ఆలోచించుకో.'' సాధ్యమయినంత నెమ్మదిగా చెప్పజూశా రావిడ.

''ఊహూ! నాకు మళ్లీ పెళ్లి చేసుకోవాలని లేదమ్మా.'' తలను రెండు చేతులమధ్య పెట్టుకుని బల్లపై ముఖం వాల్చేశాడు రజనీకాంత్. తాను మాటలు కొడుకును బాధపెట్టాయని ఒక నిట్టూర్పు విడిచి, ఆ గది బయటకు వచ్చేశారు సుభద్రమ్మగారు. రవి చదువుతున్నదీ, లేనిదీ చూడడానికి రవివద్దకు వెళ్లారు అవిడ.

సుభద్రమ్మగారిని చూడడంతోనే మంజుల ముఖం చాటంతయింది.

''చూడమ్మా! రవిలో వేగలేక చస్తున్నాను. ఇంత వరకు పుట్టినరోజు బట్టలు చూపెట్టమని గొడవ చేశాడు. అదయ్యాక ఇప్పుడు మరో గొడవ. ఇలా అయితే ఇక నా చదువు పాడవుతుంది. వాడి ప్రశ్నలకు కాస్త నువ్వే జవాబు చెప్పు'' అంటూ మరో గదిలోకి వెళ్లి పోయింది.

''ఏం బాబూ? అత్తయ్య నేను లేని గొడవ పెడుతున్నావు?'' రవి తల నిమురుతూ ప్రశ్నించా రావిడ.

''కాదు నాన్నమ్మా! రాజేమో నాకు అమ్మ లేదన్నాడు. అత్తయ్య అడిగితేనేమో 'ఉంది. నువ్వు పెద్ద డాక్టరు వయ్యేక నిన్ను చూడడానికి వస్తుంది' అంది. కానీ అన్నాళ్లెలా ఉండాలి? నా పుట్టినరోజుకు పిలుచుకొద్దాం.'' ముద్దు ముద్దుగా మనసులో కోరిక బయటపెట్టాడు రవి.

హతాశురాలై చూశారు సుభద్రమ్మగారు. రాజు అమ్మమాటకు రవిలో రేగే సంచలనం అవిడను వేధించ సాగింది. సమాధానమేమి చెప్పాలో అవిడకు బోధపడ లేదు.

''చెప్పు, నాన్నమ్మా. నా పుట్టినరోజుకు అమ్మను పిలవవూ?'' జాలిగా ముఖం పెట్టాడు రవి.

''అలాగేలే. నీ పుట్టినరోజు గురించి ఇప్పటినుండీ ఆలోచించక బాగా చదువుకో.''

''చదివేసుకున్నాను, నాన్నమ్మా. ఇంక నిద్ర వస్తూంది.''

''అప్పుడే! ఎంతసేపు చదివా వేమిటి?''

ఏమీ సంకలేదు రవి. అతని కనురెప్పలు నిద్రకు బరువుగా కిందికి వాలుతున్నాయి. అవలింతలు కూడా వస్తున్నాయి. పుస్తకాన్ని మంచంలో పెట్టేసి లేచాడు రవి.

* * *

రవికి రాజును చూసినప్పుడల్లా అమ్మ జ్ఞాపకం వచ్చేది. తన పుట్టిన రోజుకు అమ్మ వస్తే తప్పకుండా రాజుకు చూపెట్టి తనకు అమ్మ ఉందని నిరూపించు కోవాలన్న ధ్యాస. అమ్మను పిలిస్తే మరి వస్తుందో, రాదో? తప్పక రమ్మనే చెప్పాలని అనుకున్నాడు. ఎందు కంటే డిపార్టుమెంటు నాన్నకు బదిలీ అయిపోతే బడి విడిచి వెళ్లిపోయాడు. ఒకవేళ రాజువాళ్ల నాన్నకు కూడా బదిలీ అయిపోతే వాడుకూడా వెళ్లిపోతాడు. మరి అప్పుడు ఎప్పుడో తాను డాక్టరయినప్పుడు అమ్మ వస్తే రాజు కెలా తెలుస్తుంది? కాబట్టి ఏలాగయినా అమ్మను తప్పకుండా రమ్మనాలి.

రవికి పుట్టిన రోజు ఎప్పుడు వస్తుందా అని ఉంది. క్షణం ఒక యుగంలా పుట్టినరోజుకోసం, అంతకంటే ఆత్రతగా ఆ రోజున రాబోయే అమ్మకోసం రవి ఎంత గానో నిరీక్షించాడు, కళ్లలో వత్తులు వేసుకుని.

అనుకున్న పుట్టిన రోజు రానే వచ్చింది. నాన్న అందరికీ కార్డులు పంచిపెట్టారు. మరి అమ్మకు ఇచ్చారో, లేదో? అమ్మ తనను పుట్టిన రోజు బట్టలతో చూడడానికి వస్తుందో, రాదో! రాజు ముఖం అడ్డంగా వాడ్చడానికి అమ్మ తప్పక రానాలి అనుకున్నాడు.

పొద్దున్నే ముఖం కడుక్కుంటూ నాన్నమ్మ వచ్చిగాడు రవి, అమ్మని గురించి. ఆవిడేమో అతనికి వచ్చిన వంటకాలు ఏవేవి చేస్తున్నారో జాబితా వినిపించారు. కానీ అతని కది రుచించలేదు. ముఖం వాడ్చు కున్నాడు. తలంటు పోసుకునేప్పుడు మళ్లీ అడిగాడు.

''నాన్నమ్మా! అమ్మ వస్తుందా?''

''వస్తుందిలే. మొదట నీ స్నానం కానియ్యి'' అంటూ గబగబా తల రుద్ది నీళ్లు పోశారు సుభద్రమ్మ గారు.

పిప్పరమెంట్లు డబ్బా పట్టుకెళ్లి క్లాసులో పిల్ల లందరికీ పిప్పరమెంట్లు పంచాడు రవి. రాజు దగ్గిరికి వెళ్లడంతోనే,

''ఇదిగో మా అమ్మ వస్తుంది. రావలిస్తే నువ్వు రా చూడడానికి'' అన్నాడు.

రాజు ఆశ్చర్యంగా చూశాడు. రవికి అమ్మ లేదంటారే అందరూ?

''నిజంగానే?'' అనుమానంగా అడిగాడు రాజు.

''ఒట్టు.'' హామీ ఇచ్చాడు రవి.

* * *

లేడీ డాక్టర్ శైలశ్రీని చూడడంతోనే ఆమెకు తాను ఇన్విటేషన్ కార్డు ఇవ్వకపోవడం జ్ఞాపకం దగ్గిరికి వచ్చింది రజనీకాంత్‌కు. ఆమె ఆ అస్పత్రికి బదిలీ అయి కొత్తగా వచ్చినందువల్ల ఆమె పేరు అతని లిస్టులో లేదు. రజనీకాంత్‌ను చూసి మందహాసం చేసింది శైలశ్రీ. అతనుకూడా చిరునవ్వుతో ఆమెవద్దకు వెళ్లి,

''ఇవాళ మా అబ్బాయి పుట్టినరోజు. మీరు తప్పకుండా రావాలి. పనుల తొందరలో పడి మీకు ముందుగా కార్డు ఇవ్వలేకపోయాను'' అని బర్త్ డే ఇన్వి టేషన్ కార్డు ఇస్తూ తన నైపుణ్యంతో యుక్తిగా తప్పును కప్పిపుచ్చుకున్నాడు.

''ఫరవాలేదు లెండి. పార్టీకి ముందుగానే ఇచ్చారుగా.'' నవ్వుతూ అంది శైలశ్రీ.

''రావడమైతే వస్తానుగానీ మీ ఇంటికొరకు నే నొక్కదాన్నే ఎక్కడని వెదకాలండీ.'' పరిహాసమాడింది.

రజనీకాంత్ ఆలోచనలో పడ్డాడు. ఎవరితోనైనా కలిసి రమ్మనడానికైనా ఆమె ఎవరితోనూ అంతగా కలిసిమెలసి ఉన్నట్లుగా అనిపించదు. చివరకు మెల్లగా అన్నాడు:

''మీకు అభ్యంతరం లేకపోతే నా కారులో రావచ్చును.''

''అలాగే. ఎన్ని గంటలకు రమ్మంటారు?''

''నాలుగు గంటలకు వస్తాను. మీ క్వార్టర్స్ దగ్గిరికి.''

ప్రసాధన విధి

చిత్రం — టి. కాళ్ళకృష్ణరావు (మద్రాసు-28)

"అలాగే. థాంక్స్" అంటూ కదలిపోయింది శైలశ్రీ.

శైలశ్రీ చాలా ధనవంతురాలు. తల్లీ తండ్రీ చిన్నప్పుడే చనిపోగా తాతగారే పెంచారు. మూడు తరాలుగా వాళ్ల కుటుంబంలో డాక్టర్లు వెలిశారు. తెలివైన కుటుంబంలో పుట్టి, మంచి నడవడితో పెరిగిన శైలశ్రీ స్వతహాగా తెలివైనది. తాతగారు తెరిచిన లైబ్రరీలోని ఉత్తమ రచనలు, రామాయణ, భాగవతాలు మొదలుకొని ఎన్సైక్లోపీడియా బ్రిటానికా వరకూ అన్నీ ఆమె పారాయణం చేసినవే. సాహిత్యం పట్ల ఆమెకు అభిలాష మెండు. తెలివితేటలకు తోడైన అందం, ధనవంతురాలైన కారణంగా తన అందాన్ని ఇనుమడింపజేసే విధంగా అలంకరించుకోవడం ఆమెకు వరదా.

వయసు మళ్లిన తాతగారు చనిపోయే సమయానికి శైలశ్రీ కాకినాడ గవర్నమెంటు ఆసుపత్రిలో పనిచేసేది. తనకు ఆప్తులైన తాతగారు చనిపోవడంతో ఆమె దుఃఖానికి అంతులేదు. ఆ ఇంట్లోగానీ, ఆ ఊళ్లోగానీ ఎక్కడకు వెళ్లినా తాతగారు బ్రతికిఉండగా జరిగిన సంఘటనలే గుర్తుకు వచ్చి బాధించేవి. ఆ పరిసరాల నుండి దూరంగా పారిపోవాలనిపించి ట్రాన్స్ఫర్ కోరింది. మరి రెండు నెలలలో హైదరాబాదులోని ఆసుపత్రికి బదిలీ చేశామనీ, అక్కడ డాక్టర్స్ క్వార్టర్సులో ఉండవచ్చుననీ, వెంటనే అక్కడ డ్యూటీలో చేరవచ్చుననీ ఆర్డర్లు వచ్చాయి. వెంటనే ఇంటిని ఒక దూరపు బంధువుకు అప్పగించి హైదరాబాదు చేరింది శైలశ్రీ. అక్కడ ఆమెకు అంతా కొత్త.

డ్యూటీ అయిపోగానే క్వార్టర్స్‌కు చేరి, ఇన్విటేషన్ కార్డు పైకి తీసి చూసింది, అబ్బాయి వయస్సెంతో డాక్టర్ రజనీకాంత్‌ను అడగలేదే అని విచారిస్తూ. కానీ కార్డులో వ్రాసి ఉంది చి. వి. సి. రవికాంత్ ఆరవ పుట్టిన రోజు సందర్భంగా ఆహ్వానిస్తున్నట్లు. మధ్యాహ్నం భోజనం కానిచ్చి షాపింగ్‌కు వెళ్లింది శైలశ్రీ. అన్నింటిలోకీ ఆమెకు నచ్చిన గులాబీరంగు దుస్తులు ఐదేళ్ల అబ్బాయికి సరిపోయే సైజులో తీసుకుని, బిల్లు చెల్లించి క్వార్టర్స్‌కు తిరిగి వచ్చింది.

సరిగ్గా నాలుగు గంటలకు రజనీకాంత్ శైలశ్రీ గది తలుపు తట్టాడు. తలుపు తెరిచి; అతనిని లోపలికి ఆహ్వానించింది శైలశ్రీ. లోపలికి వస్తూనే.

"ఇక బయలుదేరుదామా?" అని ప్రశ్నించాడు రజనీకాంత్.

"అప్పుడేనా? కొంచెం కాఫీ పుచ్చుకుని వెళ్దాం."

"ఇప్పుడు కాఫీ అంటూ మీరు హడావిడి పడకండి. మీ కాఫీకోసరం మరొకసారి వస్తాను. పదండి" అంటూ గది బయటకు నడిచాడు. చేసేది లేక ప్రెజెంటేషన్ కోసరం కొన్న బట్టలు పెట్టి సిద్ధంగా ఉంచుకున్న వానిటీ బాగ్ చేతికి తగిలించుకుని, గదికి తాళంవేసి అతనితో బయలుదేరింది శైలశ్రీ.

రజనీకాంత్ కారు ఫ్రంట్ డోర్ తెరిచిపట్టుకున్నాడు. శైలశ్రీ కారులో కూర్చోగానే తలుపు మూసి, అటు తిరిగి వెళ్లి డ్రైవర్ సీటులో కూర్చుని నెమ్మదిగా కారును పోనిచ్చాడు.

(సశేషం)

ఉత్తరాలు

(2 వ పేజీ తరువాయి)

చిన్న పొరపాటు

'భారతి', 'మారిన కాలం—మారని మనసులు' రెండూ బాగున్నాయి. భారతికి ఉన్న వ్యాధిని చాలా సహజంగా చిత్రించారు, కొమ్మూరి వేణుగోపాలరావు—నా అభిమాన రచయిత. ఆయన ఒక చిన్న పొరపాటు చేశారని చెప్పటానికి నేను విచారిస్తున్నాను. అదేమంటే 16—7—69 వ తేది సంచికలో భారతి, సారథి వర్షంలో తడువగా తోటమాలి, డ్రైవరు రాజయ్య గొడుగు, దీపంతో వస్తారు. కాని, ఇంటికి చేరినప్పుడు కారు దిగి రాజయ్య గొడుగు కోసం పరిగెత్తాడని (వర్షంలో తడుస్తూ) వ్రాయడం సమంజసంగా లేదు. ఆ ఒక్క పొరపాటు తప్ప ఆ నవల ఇంతవరకు చాలా కుతూహలంగా ఉంది.

'మారిన కాలం—మారని మనసులు' చాలా బావుంది. సుందర్రావు మరణం (30—7—69) చాలా సహజంగా చిత్రీకరించారు. రుక్మిణి పాత్ర పాఠకుల అభిమానాన్ని చూరగొన్నది. ఇక రుక్మిణి జీవితమింతేనా? అనిపిస్తుంది.

—జి. వి. కృష్ణారెడ్డి (మామిడ)

* * *

ఇటీవల ప్రభ కొత్త పోకడలతో ఆకర్షణీయంగా అందంగా వస్తూ మమ్ములను ఆనందసాగరంలో ముంచి వేస్తున్నది. కాని ముఖచిత్రాలు మమ్ములను బోర్ కొట్టిస్తున్నాయి. ఎప్పుడు సినీయాక్టర్‌ల ఫోటోలు కాక ఏవైనా ప్రకృతిచిత్రాలు వేస్తే చాలా బాగుంటుంది. సీరియల్స్ రెండు మళ్లీ సంచిక ఎప్పుడు వస్తుందా అనిపింపజేస్తున్నాయి. కాని 'భారతి' లోని సారథిపాత్రను మరీ అధ్వాన్నంగా చిత్రించారు రచయిత. ఆమెను అంతగా ప్రేమించి పెళ్లి చేసుకొన్న సారథి అంత సులభంగా విడాకులు ఎలా ఇవ్వగలిగాడు?

—కె. విజయలక్ష్మి (హనుమకొండ)

* * *

'భారతి' చాలా బాగుంది. ఇలాంటి సీరియల్స్ ప్రచురిస్తున్నందుకు మీకు ధన్యవాదాలు అర్పించుకోక తప్పదు. కాని సినిమాతారలను అడిగే ప్రశ్నల జవాబుల వలన ఏమి ప్రయోజనమో పెద్దలు గమనించగోరుతున్నాము.

—సయ్యద్ అబ్దుల్‌ఖయ్యూమ్ (నల్లగొండ)

* * *

డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావుగారి 'భారతి' చదివాక ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. మా అభిమాన రచయిత నవల మమ్మల్ని నిరుత్సాహపరిచిందని చెప్పడానికి చాలా చాలా చింతిస్తున్నాము. అంత మాత్రాన బాగాలేదని అనము. కానీ మేము ఆశించినంత బాగా లేదు. కథలో సంఘటనలు సినిమాటిక్‌గా ఉన్నాయి. అందువల్ల కొంచెం అసహజంగా ఉంది.

—ఎమ్. రాజేశ్వరి, కె. సత్యవతి (హైదరాబాదు)

ఆశ్చర్యం

6—8—69 వ తేది సంచికలో ఎన్. ఉదయగారి విమర్శకు ఆశ్చర్యపడ్డాను. హరిత చంద్రశేఖర్‌ని ప్రేమించిన విషయము ప్రభాకర్‌కి తెలిసింది గాబట్టి తను పుట్టింట్లో ఉండాలో లేక తన బ్రతుకు ఎలా ఉంటుందో అనే భయంతో ప్రభాకర్ గదికి వెళ్లింది. కాని ఆ విషయం ప్రభాకర్‌కి ముందే తెలుసునన్న విషయం తెలిసి అసలే గుండె బలహీనమైన హరిత మరణించింది.

ఇందులో రెండు విషయాలు ముఖ్యమయినవి. ఒకటి తన విషయాలు తెలిసి క్షమించిన ప్రభాకర్ మళ్లీ పూర్వపువిధంగా కాపరం చేయటం కష్టమని గుండె ఆగి మరణించి ఉండవచ్చు. లేదా రెండు తన విషయాలు తెలిసి క్షమించి పెళ్లిచేసుకొన్న ప్రభాకర్ దగ్గర తన విషయాలు దాచాసన్న బాధతో తను క్షంతవ్యురాలు కాదని ఆ బాధతో గుండెపోటు వచ్చి చనిపోయింది! హరిత చనిపోవటంవల్ల కథకు విలువ వచ్చింది. రచయిత్రిగారు నవలకు న్యాయం చేశారు.

'స్టాండర్డ్ ఆఫ్ వాల్యుయేషన్' పడిపోయింది అని వ్రాసేకన్నా పోటీకి వచ్చిన వాటిలో మంచివి సెలక్టు చేశారని ఎందుకనుకోరు! ప్రచురించిన కథలనే విమర్శించేవారు సెలక్టుకాని కథల వాల్యుయేషన్ ఎలా కడతారో మరి!

—ఎన్. వి. ఎన్. శర్మ (బెంగుళూరు)

* * *

సౌమ్య ఉగాదినవలలపోటీలో రెండవ బహుమతి పొందిన నవల 'పచ్చలకలశంలో మేలిమి ముత్యాలు' నిజంగా ఆంధ్ర ప్రభ అనే పచ్చలకలశంలో మేలిమి ముత్యమే. నవలలో పాత్రలు తక్కువ. నాలుగేనాలుగు పాత్రలు. హరిత, ప్రభాకర్, చంద్రశేఖర్, నీరజ. మరోపాత్ర అంటూ లేకుండా నవల అంతా ఈ నలుగురి మధ్యనే నడిచింది. కథాస్థలము ఒకేఒక ఇల్లు. ఇదే విశేషం. కథ మామూలుప్రేమ కథ అయినా రచయిత్రిగారు ఆ కథను అందంగా మలచటంలోనే సొంపు కనిపిస్తుంది. నవలలో సగభాగం సాఫీగా చెప్పుకు పోవటంకాకుండా గతాన్ని నాలుగు భాగాలుగా చేసి ఒక్కో భాగం ఒక్కో పాత్రకు గతం గుర్తుకు వచ్చేటట్లుగా మలచటం వలన నవలకు కొత్త అందాన్ని చేకూర్చింది. ఇన్ని విశేషాలతో నవలను రూపొందించిన రచయిత్రి కుమారి సరస్వతీరావ్‌గారికి అలాంటి నవలను తగువిధంగా గుర్తించిన మీకు నా అభినందనములు.

—కుమారి సత్యవిశల్‌కుమారి (బెజవాడ)

* * *

ఈ వారం (6—8—69) 'వాయుసుత' గారు వ్రాసిన 'కన్నప్రేమ' కథ చాలా బాగుంది. మామా అల్లుళ్ల వైరానికిగల కారణం, ఆ వైరం పెరిగి

> బాలికల దరహాసాలు అప్పుడు, ఎప్పుడూ భూదేవి చిరునవ్వుల సవ్వడులు.
>
> —డి. క్విన్‌జి

(క్రిందటి సంచిక తరువాయి)

వీధి గుమ్మంలో నిలబడి దారిలో వచ్చే పోయే వాళ్ల నందరినీ పరీక్షగా చూస్తున్నాడు రవి. సాయం సమయం కాబట్టి లోడ్డంతా హడావిడిగా ఉంది. వచ్చే జనం పోయే జనంతో లోడ్డంతా కిటకిటలాడు తూంది. మంజూల ఎన్నిసార్లు లోపలకు రమ్మన్నా రాలేదు. తలిదండ్రులతో వెళ్లే పిల్లలు మరీ ఆకర్షి స్తున్నారు రవి కళ్లను.

'ఛ. అమ్మెప్పుడూ రాదు. అమ్మ వస్తే ఎంచక్కా తనుకూడా వాళ్లలాగే అమ్మా, నాన్నలతో షికారు వెళ్లచ్చు.' ఆశగా అనుకున్నాడు రవి. అంతలో వచ్చీరాని నడకతో ఒక చిన్న కుర్రవాడు ఒకపక్క నాన్నచేతినీ, మరోపక్క అమ్మచేతినీ పట్టుకుని నడుస్తున్నాడు. అతని అమ్మ నాన్నతో ఏదో చెప్పి నవ్వుతూంటే అతను కూడా నవ్వుతున్నాడు. అది చూసి రవి మనసు మళ్లీ అమ్మ విషాదికి మళ్లింది.

'అమ్మ ఎందుకని రాదు? వస్తే అలా నాన్నతో హాయిగా కబుర్లు చెప్పొచ్చుగా. అలా నన్నూ పట్టుకుని నడిపించొచ్చుగా. నాన్నమ్మలాగా, అత్తయ్యలాగా నన్ను ముద్దు పెట్టుకోవచ్చుగా. అమ్మ కెప్పుడూ ఇక్కడకు రావాలనిపించదా? నన్ను ముద్దులాడ అనిపించదా? ఇవాళ వచ్చినట్లయితే మరి నన్ను ముద్దులాడద్దా?' గుమ్మంలో నిల్చున్న రవిలో ఏవేవో ఆలోచనలు.

అంతలో ఇంటిముందు కారాగింది. రజనీకాంత్ అందులోంచి త్వరగా దిగి వచ్చి ఇతనికి తలుపు తెరిచాడు. అందులోంచి శైలజ్రీ కూడా దిగి, నవ్వుతూ థాంక్స్ చెప్పింది. రజనీకాంత్‌కూడా నవ్వుతున్నాడు.

రవి కళ్లు జిగేలుమన్నాయి. తన ఎదురుగా జరుగు తున్నది నిజమేనా అని కళ్లు మరింత పెద్దవి చేసుకుని చూడసాగేడు. సందేహం లేదు. అమ్మే! కానిదే నాన్నతో ఎందుకు నవ్వుతుంది? అలా నవ్వుతూ ఎందుకు మాటాడు తుంది? నాన్న ఎంత మంచివాడు! అమ్మను తీసుకు వచ్చేశాడు. రాజా నాన్నమ్మ ఏమీ బాగోదు. మా అమ్మెంత బాగుంది? ఎంత మంచి బట్టలు కట్టుకుని ముస్తాబయింది . . .

"ఏం రవీ! ఇక్కడున్నావేం?" నవ్వుతూ ప్రశ్నిం చాడు రజనీకాంత్. రవి సమాధానం చెప్పకుండా అశగా శైలజ్రీవంక చూస్తున్నాడు.

శైలజ్రీ చేతులు చాచింది. వెంటనే రవి ఆ చేతుల్లో ఇమిడిపోయాడు. రవిని ఎత్తుకుని ముద్దు పెట్టుకుంది శైలజ్రీ.

"ఏ పేరేమిటి, బాబూ?"

"రవికాంత్." ముద్దు ముద్దుగా శైలజ్రీ కళ్లలో ఏదో వెదుకుతూ అన్నాడు రవి. అమ్మకు తన పేరు తెలీదా? నాన్న చెప్పి ఉండడా అని ఆలోచిస్తున్నాడు.

"కూర్చోండి" అని సోఫా చూపించాడు రజనీకాంత్. శైలజ్రీ రవిని ఒళ్లో కూర్చోబెట్టుకుంది.

రజనీకాంత్ లోపలికి వెళ్లి తల్లిని, చెల్లెలిని వెంట బెట్టుకుని వచ్చాడు. వాళ్లను చూడడంతోనే రవిని దింపి వినయంగా లేచి నిలబడి, చేతులు జోడించి, "నమస్కారం" అంది శైలజ్రీ.

ప్రతినమస్కారం చేశారు ఇద్దరూ.

"మా అమ్మ, చెల్లెలు మంజూల." పరిచయం చేశాడు రజనీకాంత్.

"మిమ్మల్ని తీసుకు వస్తానని చెప్పాడన్నయ్య ఇందాకా. మీరు మా ఇంటికి వచ్చినందుకు చాలా సంతోషం." నవ్వుతూ పలకరించింది మంజూల.

నవ్వింది శైలజ్రీ.

"కూర్చోండమ్మా. నేను ఇప్పుడే వస్తాను. లోపల కొంచెం పనుంది. మీరంతా మాట్లాడుకుంటూ ఉండండి" అని రవి వైపు తిరిగి, "ఏం బాబూ! ఇంకా బట్టలు మార్చుకోలా? పద" అన్నారు సుభద్రమ్మ గారు రవిచేతిని పట్టుకుంటూ. శైలజ్రీ చీర కుచ్చెళ్లను సర్దుకుని తాజని మెరాలుతూంటాడు రవి.

"నే నిండాకటినుండీ వీణుస్తున్నానమ్మా. మొదా యించి వీధి గుమ్మంలో కూర్చుంటే పనుగెత్తి ఊరు కున్నాను" అంటూ, "వెళ్లు, రవీ. నాన్నమ్మ బట్టలు తొడుగుతుందట" అంది మంజూల. రవి వెళ్లలేదు.

"పద, బాబూ" అని మళ్లీ అన్నారు సుభద్రమ్మ గారు, రవి చేయి పట్టుకుని లాగుతూ.

"ఊహుం" అంటూ శైలజ్రీ కాళ్లను చుట్టేశాడు రవి, సుభద్రమ్మగారి చేయి విడిపించుకుని.

"వెళ్లు, బాబూ." తియ్యగా మోగింది శైలజ్రీ కంఠం.

"రా, బాబూ! బట్టలు వేసుకుని మళ్లీ వద్దువుగాని. చూడు, అంతా ఎంత మంచి బట్టలు వేసుకున్నారో! నువ్వూ కొత్తబట్టలు వేసుకోవూ? రా." మళ్లీ చేయి పట్టుకోబోయారు సుభద్రమ్మగారు.

"అమ్మా" అంటూ శైలజ్రీని కౌగిలించుకుని ఏడుపు మొదలు పెట్టాడు రవి.

అంతా తెల్లబోయి చూశారు అదిని. శైలజ్రీకి పరిస్థితేమీ అర్థంకాక అందరివంకా చూసింది కెదు రుగా. 'ఏమిటీ విచిత్ర పరిణామం? పబ్బం కొందుకు? జరుగుతున్నదేమిటి?' అన్నట్లుగా ఉన్నాయి ఆమె చూపులు. రజనీకాంత్‌కు చాలా ఇబ్బందిగా అనిపించింది.

మమత

రవి ప్రవర్తన వింతగా తోచింది. కానీ తల్లిబిడ్డ రవి, తల్లి కోసరం పడే ఆరాటాన్నీ, ఆమె లభించిందన్న ఆనందంతో శైలశ్రీని మట్టుకుపోయి అనుభవిస్తున్న పోయినీ ఎలా తెంచగలడు? రవి ప్రవర్తన తన అతిథిని అవమానపరిచేదిగా, అభిమానపరిచేదిగా ఉన్నదని రవిని ఎలా కోప్పడగలడు? అనుకోకుండా రజనీకాంత్ కళ్లు చెమ్మగిల్లాయి. అక్కడ నిలబడలేక గిర్రున లోపలకు వెళ్లిపోయాడు. మిగతా అందరి పరిస్థితీ అంతకే ఉంది.

"ఆ మధ్య నెవరో అబ్బాయి ఏడిపించినప్పటినుండీ నా ఏదో లోకంలో ఉన్నాడమ్మా! ఎంతసేపూ 'అమ్మ కావాలి, ఎప్పుడొస్తుంది, పుట్టిన రోజున వస్తుందా' అంటూ ఒకటే గొడవ." ఏమి చెప్పాలో తోచక ఏదో సర్ది చెప్పబోయారు సుభద్రమ్మగారు.

"అమ్మ కావాలనే ఆరాటంలో మీరు రావటంతోనే . . ." నీళ్లు నమిలింది మంజుల.

పరిస్థితిని గ్రహించగలిగింది శైలశ్రీ. అమ్మకోసరం ఆడే మనసుపడే ఆ రాటాన్ని అర్థం చేసుకోగలిగింది ఆ స్త్రీ హృదయం. మెల్లగా రవి వీపు నిమురుతూ, "రవీ, మరి నిన్ను పుట్టిన రోజు డ్రెస్‌లో చూడాలని అంతా వస్తారు. నువ్విలా ఏడుస్తూ ఉంటే మరి ఎవ్వరూ ఉండరు ఇక్కడ. నేను కూడా వెళ్లిపోతాను. నేను ఉండాలంటే త్వరగా బట్టలు మార్చుకుని రా. మంచివాడివి కదూ." బుజ్జగించింది శైలశ్రీ.

"బట్టలు మార్చుకుని వస్తాగానీ నువ్విక్కడే ఉంటావా?" మళ్లీ అమ్మ ఇంటి నుండి వెళ్లిపోతుం దేమోననే శంక పీడిస్తుండగా అడిగాడు రవి.

"నే నిక్కడే ఉంటాను గానీ నీవు త్వరగా తయారయి రా. వెళ్లు" అంది.

నాన్నమ్మ వెంట వెళ్లాడు రవి లోపలికి. వాతావరణం గంభీరంగా తోచింది మంజులకు. ఏదో విధంగా సంభాషణ మొదలు పెట్టింది.

"మీకు హైదరాబాద్ నచ్చిందా, కాకినాడ నచ్చిందా?"

"రెండూ రెండు రకాలుగా ఉన్నాయి. కాకినాడలో స్వచ్ఛమయిన తెలుగు. ఇక్కడి పేషెంట్లు చాలా మంది యాసగా మాట్లాడితే నా కేమిటో అర్థమేకాదు. ఇక స్థలం గురించి చెప్పాలంటే రాజధాని కాబట్టి ఇక్కడే బాగుంటుంది కోలాహలంగా."

"ఇక్కడి ముఖ్యమైన స్థలాలన్నీ చూశారా, మీరు?"

"ఏదో అలాగలాగే. మాకు అంతగా తీరికే చిక్కదు. సమయం కలిసి వచ్చినప్పుడల్లా ఏదో ఒక స్థలానికి వెళ్లేదాన్ని మరో లేడీడాక్టరుతో కలిసి. చార్‌మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, జూ, పబ్లిక్ గార్డెన్స్, గోల్కొండ కోట, గండిపేట చెరువు, గ్లాస్ ఫాక్టరీ, సుగర్ ఫాక్టరీ—ఇంచుమించు అన్ని ముఖ్య స్థలాలూ చూసినట్టే లెండి."

అంతలో రజనీకాంత్ వచ్చాడు. జరిగినదానికి చాలా పశ్చాత్తాప పడుతున్నట్టుగా ఉంది అతని ముఖం.

"మీకు చాలా బోర్ కొడుతూండచ్చు ఇక్కడ." ఏదో మాటాడక తప్పలేదు రజనీకాంత్‌కు.

"అబ్బే, అదేమీ లేదు. మంజులగారుండగా బోర్ కొట్టవలిసిన అవసరమేమొచ్చింది." ఎప్పటి మాదిరి నవ్వుతూనే జవాబిచ్చింది శైలశ్రీ.

"ఇంతకూ మీరేం చదువుతున్నారో చెప్పనేలేదు." మంజులను ప్రశ్నించింది శైలశ్రీ.

"బి. ఎ. ఫైనలియరండీ." జవాబిచ్చింది మంజుల.

"మంజులా!" లోపలినుండి సుభద్రమ్మగారి గొంతు వినిపించింది.

"ఇప్పుడే వస్తా నుండండి" అంటూ లోనికి వెళ్లింది మంజుల.

రెండు ప్లేట్లలో కారప్పూస, కోవా, కజ్జికాయలు తెచ్చి ముందు పెట్టింది మంజుల.

"పుచ్చుకోండి" అన్నాడు రజనీకాంత్.

"మీరూ రండి." మంజులతో అంది శైలశ్రీ.

"మీరు కానివ్వండి. నేను రవిని తయారుచేసి తీసుకు వస్తాను" అంది మంజుల లోనికి వెడుతూ.

బద్ధి తారకేశ్వరి

పుచ్చుకొమ్మన్నట్లుగా శైలశ్రీ వంక చూశాడు రజనీకాంత్. ఆమె ఒక ప్లేటు తీసుకుని అతనికి ఇచ్చి, రెండవది తాను తీసుకుంది. ఏవో కబుర్లు చెప్పుకుంటూ ఫలహారం ముగించేసరికి కాఫీ తెచ్చి పెట్టారు సుభద్రమ్మగారు.

రవికి కొత్త బట్టలు తొడిగించి, ముఖానికి పౌడరు అద్ది, అందంగా క్రాపు దువ్వి తీసుకు వచ్చింది మంజుల. రజనీకాంత్ రవిని దగ్గిరికి పిలిచి ముద్దు పెట్టుకుని ఒడిలో కూర్చోబెట్టుకోబోతే జారిపోయి శైలశ్రీ వద్దకు వెళ్లాడు. శైలశ్రీ నవ్వి రవిని పక్కలో కూర్చోబెట్టుకుని, వానిటీ బాగ్ తెరిచి, అందులో నుండి బట్టల పాకెట్ తీసి రవి చేతి కిచ్చింది. ఎంతో ఆప్యాయంగా, ఆనందంగా పుచ్చుకున్నాడు రవి.

"ఆదేమిటండీ! పార్టీకి రమ్మని పిలిచినంతమాత్రాన ప్రెజెంటేషన్లు పట్టుకు రావాలని ఉందా?" అంది మంజుల వారిస్తున్నట్లుగా.

"మీరు తెమ్మన్నారని నే ననలేదు కదండీ. నా తృప్తి కొద్దీ నేను తెచ్చాను." మందహాసంతో అంది శైలశ్రీ.

రజనీకాంత్‌మాత్రం ఏమీ మాటాడకుండా రవికేసే చూస్తున్నాడు.

"థాంక్స్ చెప్పవా?" కొడుకును మందలించాడు రజనీకాంత్.

"థాంక్యూ" అన్నాడు రవి తృప్తిగా శైలశ్రీ ముఖంలోకి చూస్తూ.

నిండుగా నవ్వింది శైలశ్రీ.

రవి మెల్లగా మంజుల వైపు వెళ్లి మెల్లగా ఏదో గొణగసాగాడు.

"ఏమంటున్నాడు?" ప్రశ్నించాడు రజనీకాంత్.

"శైలశ్రీగా రిచ్చిన బట్టలే బాగున్నాయిట. అని తొడుక్కుంటానంటున్నాడు" అంది మంజుల. నవ్వాడు రజనీకాంత్.

"ఇలా రా, బాబూ." శైలశ్రీ మెల్లగా రవి చేతిని పట్టుకుని దగ్గిరికి పిలిచింది. "ఆ బట్టలకంటే నువ్వు తొడుక్కున్నవే బాగున్నాయి. అవే ఉండనీ. ఇవి రేపు వేసుకుందువు గాని."

"కాస్సేపు ఇవే ఉంచుకో, రవీ. అందరికీ ఒకసారి నీ బట్టలు చూపెట్టేసి మళ్లీ ఈ బట్టలు వేసుకుందువు గాని. అప్పుడు అంతా నీ దగ్గిర ఎన్ని బట్టలున్నా యను కుంటారు. సరేనా." మంజుల సర్ది చెప్పింది. తల ఊపుతూ శైలశ్రీ ఒడి నెక్కి, "నువ్వు మళ్లీ వెళ్లిపోతావా?" అని ప్రశ్నించాడు రవి శైలశ్రీని.

"నువ్వేమిటి? మీరు అనాలి." సరిదిద్దాడు రజనీకాంత్ కోపంగా రవికేసి చూస్తూ.

"పోన్లెండి, చిన్న కుర్రాడు. వాళ్ల కేమనాలో ఏం తెలుస్తుంది?" తేలికగా, సంతోషంగా రవిని సమర్థించింది శైలశ్రీ.

ఆమె ఒడిలో కూర్చుని రవి ఏమేమో చెబుతున్నాడు. ఆమెను వెళ్లవద్దనీ, రాజుకు ఆమెను చూపెడతాననీ... ఇంకా ఏదేదో చెబుతున్నాడు. అన్నిటికీ నవ్వుతూ, ఊకొడుతూ కూర్చుంది శైలశ్రీ. రవి మాటాడు తూంటే విన సొంపుగా ఉంది ఆమెకు.

మెల్ల మెల్లగా అతిథుల సంఖ్య పెరగజొచ్చింది. రజనీకాంత్‌కు అందరినీ ఆహ్వానించడంతో ఒక్క క్షణం తీరిక లేకుండా పోయింది. సుభద్రమ్మగారు అందరి కోసం లోపల ఫలహారాలు తయారు చేస్తున్నారు. మంజుల స్త్రీలందరినీ ఆహ్వానించి, శైలశ్రీని పరిచయం చేసింది. రవిమాత్రం ఆమె ఒడిలోంచి కదలలేదు.

వచ్చిన వాళ్లంతా రవికేసీ, శైలశ్రీ కేసీ ఆశ్చర్యంగా చూడసాగారు. చాలా మంది మంజులను అడిగారు:

"శైలశ్రీ మీ బంధువా?"

"కాదు. అన్నయ్యతోబాటు పనిచేస్తారు." నవ్వుతూ అందరి అనుమానాన్నీ తీర్చేది మంజుల.

అక్కడకు వచ్చిన వాళ్లంతా శైలశ్రీతో రవి ముచ్చట్లేమిటని ఆశ్చర్యంగా చూడసాగారు. చాలా మంది అమ్మలక్కలు చెవులు కొరుక్కోవడం చూచి, చూసీ చూడనట్టుగానే రవితోబాటు లోనికి వెళ్లి సుభద్రమ్మ గారికి, మంజులకు సహాయపడింది.

జరిగిన కథ: తల్లి లేని బిడ్డ రవి... ఆ లోపం అతనికి తెలియకుండా పెంచాలని సుభద్రమ్మ, మంజుల ప్రయత్నం రవికి అసంగతి తెలిసిపోయింది. డాక్టర్ రజనీకాంత్‌కు బాబు అంటే అమిత ప్రేమ. రజనీకాంత్‌కు మళ్లా పెళ్లిచెయ్యాలని తల్లి సుభద్రమ్మ ఆరాటం. మంజుల అత్తవారింటికి వెళ్ళిపోతూ రవి ఆలనా పాలనా చూచేవా రెవరని ఆమె బెంగ. రవికి తల్లిని గురించి బెంగ... అమ్మ ఎప్పుడో వస్తుందని అత్త, నాన్నమ్మ చెప్పిన మాటలు విని ఎదురు చూస్తున్నాడు.

సరిగ్గా ఏడు గంటలవడంతోనే రవిని తీసుకువచ్చి టేబిల్ ముందున్న కుర్చీలో కూర్చోబెట్టారు మంజుల, శైలజశ్రీ. టేబిల్ మధ్యగా పెద్ద బర్త్ డే కేక్ పెట్టి ఉంది. దాని మీద ఉన్న ఐదు కొవ్వొత్తులను వెలిగించాడు రజనీకాంత్. అది బాగా వెలుగుతూన్నప్పుడు ఒక్కసారిగా నోటితో ఊది అన్నింటినీ ఒకేసారి ఆర్పమంది మంజుల రవితో. ఎలా అయితేనేం తంటాలుపడి రవి అన్నింటినీ ఆర్పివేశాడు. అంతా చప్పట్లు కొట్టి, తాము తెచ్చిన ప్రెజెంటేషన్లు అందజేశారు. రవి అన్నింటినీ పుచ్చుకుని థాంక్స్ చెప్పాడు. రవిచేత కేక్ ముక్కలు కోయించి, అన్ని ప్లేట్లలో పెట్టించి, అందరికీ అందజేశారు శైలజశ్రీ, మంజుల, సుభద్రమ్మగారు.

శైలజశ్రీ అందరిలో కలిసి మెలిసి సుభద్రమ్మగారింట్లో ఒక వ్యక్తిగా వ్యవహరించడం సోమయాజులు గారి కుటుంబానికి నచ్చలేదు. అందుకు భార్య అన్నపూర్ణ మంజులను నిలదీసి

"ఆ అమ్మాయి మనవాళ్లమ్మాయేనా?" అని ప్రశ్నించింది.

"తెలీదండీ. ఆడ మా ఇంటికి రావడం ఇదే మొదటి. ఇంకా ఆ సంగతులేమీ నాకు తెలియవు."

"ఏమి చదివిం దేమిటి?"

"అన్నయ్య వాళ్ల ఆస్పత్రిలోనే లేడీ డాక్టర్."

"ఏం. బి. బి. యస్సా లేక..." కుతూహలం కనబరిచారు సోమయాజులుగారు.

"ఎం. బి. బి. యస్సేనండీ" అంటూ అక్కడి నుండి వెళ్లిపోయింది మంజుల.

వాళ్లు ముగ్గురూ ఒకర్ని ముఖాలొకళ్లు చూసుకున్నారు.

"బహుశా రజనికి చేసుకుంటారేమో." కూతురి చెవిలో గుసగుసలాడింది అన్నపూర్ణ.

"కావచ్చు. ఆ రవికూడా ఆమె మీద్దేగా తిరుగుతున్నాడు." నాగరికత నిండిన మొహం రాధిక మీదకు ఉత్కంఠతో రగిలింది.

రాజులు తమకు వచ్చి,

"చూశావా, మా అమ్మను?" అని గర్వంగా ప్రశ్నించాడు రవి. "నా కోసం బట్టలుకూడా తెచ్చింది."

రవి ఏంక, శైలజశ్రీ వంక ఏగాదిగా చూసి మెచ్చుదిగా జారుకున్నాడు రాజు వాళ్ల తలిదండ్రుల దగ్గరికి. తరవాత రవికి శైలజశ్రీ తెచ్చిన బట్టలు తొడిగించింది మంజుల.

పార్టీ ముగియడంతోనే బంధువులంతా ఒకరొకరుగా వెళ్లిపోయారు. అతిథులంతా వెళ్లిపోగానే నిండుదంతా సర్దు పనిగింది. శైలజశ్రీ ఎన్ని సార్లు వెళ్లమని ప్రయత్నించినా రవి అన్నయ్య ఏమేనరికి, అతను నిద్ర పోయాక వెళ్తమని కోరింది మంజుల. ఆమె మాట కదలేక అక్కడే ఉండి పోయింది శైలజశ్రీ, రవి నిద్ర పోయేటప్పుడు. రవి నిద్రపోయేటప్పుడు రాత్రి పన్నిండు అయింది.

"వెళ్లొస్తాండి, నమస్కారం" శైలజశ్రీ సుభద్రమ్మ గారికి నమస్కరించి బయలుదేరింది. రజనీకాంత్, మంజుల ఆమెను క్వార్టర్సు వద్ద దిగబెడి వచ్చారు కారులో.

* * *

మరునాడు పొద్దున్నే నిద్రలేచి శైలజశ్రీ పొరుగు ఇళ్లంతా గాలించాడు రవి. ఆమె ఎక్కడా కనబడక పోయేసరికి మంజుల దగ్గరికి వెళ్లి,

"అత్తయ్యా, అమ్మ వెళ్లిపోయిందా?" అని ఆదుర్దా గంగా అడిగాడు రవి.

రవి ఏడవడం మొదలు పెడితే ఇక సముదాయించడం కష్టమని గ్రహించిన మంజుల,

"ఉద్యోగానికి వెళ్లింది. మరి, నువ్వు బడికి వెళ్లడానికి తయారవు" అని సముదాయించబోయింది.

మంజులవేపు ఒకసారి అనుమానంగా చూస్తూ లోపలికి వెళ్లిపోయాడు, మళ్లీ పుట్టినరోజువరకూ రాదేమో అమ్మ అనుకుంటూ. ఎందుకు నిద్ర పోయానా అని బాగా తిట్టుకున్నాడు. వెళ్లనంటూ మారాం చేసి వెళ్లిపోయిందేం అమ్మ అన్న ఆలోచనే రవికి.

రవి రోజూ బడికి వెళ్లడం, రావడం తప్పితే మిగతా విషయాల్లో ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణం ఇంట్లో అందరికీ తెలిసిందే. రవికి అమ్మరావాలి. అందుకని రజనీకాంత్ ఎలాగో ఒకలా పెళ్లి చేసుకోక తప్పదు. ఆ విషయమే అతనితో చెప్పి రాధిక నెలా గైనా అతను పెళ్లి చేసుకోడానికి సుముఖుణ్ణి చేయాలనుకున్నారు సుభద్రమ్మగారు. అన్నపూర్ణకు చిన్నప్పటినుండి రాధికను రజనీకాంత్‌కు చేసుకుంటే బాగుంటుందని అభిప్రాయం ఉంది. కానీ అతనికి

> **సంతోషంకోసం అన్వేషించడమంటే దానిని వదులుకోవడమే. సంతోషం గురించి స్మరించకుండా కర్తవ్యమార్గాన్ని మెల్లగా అనుసరించినట్లయితే దానిని పొందవచ్చు.**
>
> —ఎ. మెర్లారిస్

మేనరికం ఉన్న కారణంగా ఆ ఆశ తీరే అవకాశం లేకపోయింది. కానీ రవి పుట్టిన రెండేళ్లకు మైఫాయిడ్ వచ్చి పది రోజులు తిరగకుండానే శ్యామల చనిపోయేసరికి అణగారిపోయిన ఆశ మళ్లీ చిగురించసాగింది అన్నపూర్ణలో.

ఒక రోజున మాటల సందర్భంలో అన్నారు సుభద్రమ్మగారు రజనీకాంత్‌తో:

"ఇంకా ఎన్నాళ్లు పెళ్లి చేసుకోకుండా ఉంటావు, బాబూ, నువ్వు. మొదటి కళ్లతం చనిపోయినంత మాత్రాన ఎల్లకాలం పెళ్లి చేసుకోకుండానేమో లేదుగా! రాధికకు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారు. నువ్వామెను చేసుకుంటే కాదూ." ఆశగా కొడుకు ముఖంలోకి చూసారామె.

"అమ్మా! నేను నీకు ఎన్నిసార్లు చెప్పాను, ఇప్పట్లో నాకేమీ పెళ్లి చేసుకోవాలని లేదని." బాధగా మొగ్గి ది అతని కంఠం.

"పెళ్లి చేసుకోవాలంటే పిలలేదు. రాధిక కాకపోతే మరెవరినైనా సరే నీ ఇష్టం. కానీ రాధికని గురించి కూడా ఆలోచించి చూడు. అందం, చదువు, తెలివితేటలు అన్నీ ఉన్న అమ్మాయి."

* * *

ఒకరోజున మంజులను చూడడానికి వచ్చింది రాధిక. ఆలో రవి ఎప్పుడు ఎడిసుండి. ఎప్పటి మాదిరిగా మంజుల అతని బూట్లు విప్పి, బాగ్ తీసుకుంది వీపు మీదినుండి. లోపలికి తీసుకువెళ్లి ముఖం, కాళ్లూ, చేతులూ కడిగి, స్కూల్ యూనిఫారమ్ మార్చి మామూలు దుస్తులు వేసింది.

"మీ అమ్మను చూశావా, రవీ? వచ్చిందిగా." రాధికను రజనీకాంత్‌కు చేసుకోవాలనే ఉద్దేశంతో, రాధికను మచ్చిక చేయజూశారు సుభద్రమ్మగారు.

"ఆమె ఏం మా అమ్మకాదు." ముఖం చిట్లించుకుంటూ వెళ్లిపోయాడు రవి. తెల్లబోయారు సుభద్రమ్మగారు. వెలుతూన్న రవిని పట్టుకుని "ఏదు, బాబూ, అత్తయ్య దగ్గిర కూర్చుందువుగాని" అంటూ తీసుకువెళ్లి మంజులతోబాటు సోఫాపై కూర్చోబెట్టారు.

రాధిక ప్రేమగా రవిని దగ్గిరికి పిలిచి ఒక్కలో కూర్చోబెట్టుకుంది. రవికి తన కళ్లపట్ల చాలా నమ్మకం ఉంది. ఆమెను తన అమ్మగా చూసి మభ్యపెట్టజూస్తున్నట్లుగా తెలిసిపోయింది. ఆలోచన చూసిన ఆమె, ఈమెమాత్రం ఒకరు కాదని అతనికి నిర్ధారణగా తెలిసిపోయింది. నాన్నమ్మ వచ్చిన అమ్మాయితో ఎంతో కలుపుగోలుగా మాట్లాడడం రవికి నచ్చలేదు. ఆమె వెళ్లిపోగానే మంజులతో అన్నాడు:

"అత్తయ్యా! మళ్లీ అమ్మ ఎప్పుడొస్తుంది?"

"ఇంకా అమ్మగురించే ఆలోచిస్తున్నావా? మళ్లీ పుట్టినరోజుకు వస్తుంది."

"ఆ లోపు రాదా?"

ఏమీ జవాబివ్వకుండా రవినే చూస్తూ ఉండిపోయింది మంజుల. ఏమీ ఒకటి రాసివేయడంలో అలాగే ఏడుపు వచ్చినంత పనయింది. కానీ ఏడుపును దిగమింగుకుని మంజులతో కబుర్లలో పడిపోయాడు.

రాత్రి భోజనాలు పూర్తయినాక నెమ్మదిగా తండ్రి వద్దకు చేరాడు రవి. అతని కేదో ఆలోచన వస్తే అది చేసి చూసేవరకూ నిద్రపట్టదు. అతని ఆలోచన లన్నీ కార్యరూపంలోకి రావడం అతను ఇంట్లో అందరికీ ప్రియపుత్రుడయిన కారణంగానే. అమ్మ నాన్నలో కలిసి వచ్చింది. కాబట్టి అమ్మ ఎప్పుడు ఉండేది నాన్నకు బాగా తెలుసునిపించింది. కాబట్టే మెల్లగా నాన్న దగ్గిరికి వెళ్లి నిలబడ్డాడు. రవిని చూసి పక్కకి తీసుకుంటూ అడిగాడు రజనీకాంత్:

"ఏం రవి, అలా ఉన్నావు?" రవి మొహంలో ఏదో కారణం ఉండబట్టుకున్నాడు.

తండ్రి ముఖంలోకి చూస్తూ మెల్లగా, "అమ్మ దగ్గిరి వెళ్దాం" అన్నాడు.

రజనీకాంత్‌కు సంగతి అర్థమయింది.

"ఏం? ఏమైనా ఏడుందా?" నెమ్మదిగా ప్రశ్నించాడు.

రవి ఏమీ సలహాకుండా తల వంచుకున్నాడు.

"ఎప్పుడయినా వెళ్దాంలే. పాపం ఏమిటో."

రవి వెళ్లిపోయాడు రజనీకాంత్‌ను ఆలోచనలకు వదిలిపెట్టి. తండ్రి మాటపై అతనికి నమ్మకం ఉంది.

రజనీకాంత్ ఆలోచనలు గతంలోకి పోయాయి. గత మంతా అతనికి ఒక అందమయిన కల. చిన్నప్పటినుండీ ఆశలన్నీ శ్యామలపైనే పెట్టుకుని చదువు పూర్తి చేశాడు. అతను జీవితంలో శ్యామలను తప్ప మరెవరినీ ఆరాధించజాలడు, ప్రేమించజాలడు. ఆమెతో గడిపిన రోజులను జీవితంలో ఎన్నటికీ మరిచిపోజాలడు. ఆమె

వంటి అనురాగమూర్తులు ఈ లోకంలో చాలా తక్కువ. ఆమె ఈ లోకం విడిచి వెళ్లిపోయినా తనను తోడు రానీయకుండా, రవి బాధ్యత తనపై ఉంచింది. అటువంటి రవి శైలజ్రీని తల్లిగా భావిస్తున్నాడు. ఇక జీవితంలో వివాహమాడకూడదనుకున్న తనను రవి వివాహోన్ముఖుని చేసేలా ఉన్నాడు. అదే తీరని వ్యథగా తయారయింది అతని మనసులో. శైలజ్రీ వచ్చి వెళ్లిన నాటినుండి రవి ఆరోగ్యం వానాటికి తీసికట్టులా తయారయింది. ఆవేళ ఎంత ఉత్సాహంగా ఉన్నాడు రవి. ఇప్పు డెలా ఉన్నాడు? ఆలోచనల భారంతో, తీరని ఆవేదనతో తనలో తానే కుళ్ళి కృశించిపోతున్నాడు రోజురోజుకు. తాను చేస్తున్న దేమిటి? తన జీవన జ్యోతిని దేదీప్యమానంగా వెలిగించాలనుకుంటూ ఆర్పి వేయడానికి సాహసిస్తున్నాడు. భగవాన్! ఏమిటీ విచిత్ర పరిణామమంటూ తల్లడిల్లసాగాడు.

రవికి తల్లిగా శైలజ్రీని ఊహించుకొనలేకపోయాడు. ఆమె అందం, అంతస్తు అతని ఊహ కందని దూర తీరాలలో ఉన్నాయి. అటువంటప్పుడు ఆమె తనతో వివాహానికి ఎలా అంగీకరిస్తుంది? శ్యామలను ఇంతగా ఆరాధించిన తానుమాత్రం శైలజ్రీని వివాహమాడడం సాధ్యమా? ఏది సాధ్యమో, ఏది అసాధ్యమో ఆలోచించ లేక పోతున్నాడు. తన సాధ్యాసాధ్యాల పంజరంలో, శ్యామలమీది మమతానుబంధాల పంజరంలో చిక్కుకున్న రవికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, ఆనందోత్సాహాలు ప్రసాదించగలిగేవాళ్లు తామిద్దరే.

రవిని గురించి ఆలోచించాలనుకున్నా—తల్లిలేని రవి ఊహా సౌధంలో అపూర్వ మాతృమూర్తి శైలజ్రీ. విషాద సముద్రంలో కొట్టుకుపోతూన్న రవిని ఆదుకుని, నేడ దీర్చే జీవిత నౌక శైలజ్రీ. భవిష్యత్తును గురించి దారి తెన్నులు వెదుకుకొనకుండా ఆరోగ్యాన్ని పాడుచేసుకునే రవికి ఎదారిలో దప్పికగొన్న వానికి ఒయాసిస్సు వంటిది శైలజ్రీ. రజనీకాంత్ మదిలో ఆమె ప్రతి రూపమే గిర్రున తిరుగుతూంది.

రవిని ఆదరంగా ఎత్తుకు ముద్దులాడిన శైలజ్రీ, ప్రేమతో ఒడిలో కూర్చోపెట్టుకున్న శైలజ్రీ, అతని మాటలను సహనంతో వింటూ కూర్చున్న శైలజ్రీ, అతని పుట్టిన రోజు సందర్భంలో ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించిన శైలజ్రీ...

శైలజ్రీ చేతిలో పెరగబోయే రవి మధుర జీవితాన్ని ఊహించుకోలేకపోయాడు రజనీకాంత్. బాగా ఆలోచించిన మీదట అతను తన నిశ్చయాన్ని మార్చుకున్నాడు. జీవితంలో ఒకసారి ఓడిపోయి మృత్యువుతో పోరాడుతూ అనుక్షణం మానసికంగా ఓడిపోతూన్న తనకూ ఉత్సాహాన్నిచ్చి, తన ఆవేదనలో, ఆనందంలో పాలుపంచుకునే స్త్రీ కావాలి. తన జీవితానికి ఒక ఆలంబన కావాలి. తామిద్దరి జీవితాలను తీర్చి దిద్దగలిగే నైపుణ్యం శైలజ్రీలో కనిపించిం దతనికి.

* * *

ఆదివారం ఉదయాన్నే లేచి ఎలా అయినా సరే శైలజ్రీని తనను వివాహం చేసుకొమ్మని అడిగేయా అనుకున్నాడు రజనీకాంత్. మెల్లగా ఎక్కడిదనుండి లేచి,

"రవీ" అని పిలిచాడు.

తండ్రి పిలుపు విని త్వరగా వచ్చాడు రవి.

"మీ అమ్మ దగ్గిరికి వెళతావా?"

అయోమయంగా తండ్రి ముఖంలోకి చూశాడు రవి. అంతవరకు అతనెప్పుడూ ఎదురుచూడని ప్రశ్న. అతనికి వెళ్లాలని ఉన్నా అతని ఆలోచనను అంతా అణచివేసినవాళ్లే! అటువంటిది తండ్రి ఇలా అడగడంలో అర్థమేమిటి?

"వస్తావా?" నవ్వుతూ రవిని ఎత్తుకుని అడిగాడు.

రవి ఆనందానికి పట్ట పగ్గాలు లేవు.

"ఓ." అమితోత్సాహంగా జవాబిచ్చాడు.

"అయితే వెళ్లి త్వరగా తయారవు."

రవి టపటప చప్పుడు చేస్తూ లోపలికి పరిగెత్తాడు. అతని ముఖంలో వేయిజ్యోత్స్నల వెలుగు రేఖలు. మంజుల వద్దకు వెళ్లి,

"మేము అమ్మ దగ్గిరికి వెళ్లాలి! త్వరగా నాకు స్నానం చేయించు" అని మారాం చేయసాగాడు.

"ఎవరు చెప్పారేమిటి అమ్మ దగ్గిరికి తెళ్లాలని?"

"నాన్న."

"నిజంగా నాన్నే చెప్పాడా? నువ్వే అంటున్నావా?"

"నా మీద ఒట్టు" అంటూ మంజుల చేతులు తీసుకుని తలపై పెట్టుకున్నాడు.

మంజుల కేమీ నమ్మశక్యంగాలేదు. వెంటనే రవితో బాటు రజనీకాంత్ గదికి నడిచి,

"శైలజ్రీగారి వద్దకు వెళ్లడం నిజమేనా, అన్నయ్యా!" అని ప్రశ్నించింది మంజుల.

"అవును."

ఆశ్చర్యంగా, అనుమానంగా అతన్ని పరీక్షించింది మంజుల. గంభీరమైన అతని వదనంలో ఎటువంటి మార్పూ లేదు. వెంటనే రవిని తీసుకు వెళ్లింది స్నానం చేయించడానికి.

రవి త్వరగా తయారయి తండ్రి దగ్గిరికి వెళ్లి నిలబడ్డాడు. రజనీకాంత్ కూడా బాగా టకప్ అయి, "పద" అన్నాడు రవికి చేతి వందిస్తూ.

తండ్రి చేతిని పట్టుకుని వెంగు వెంగున గంతులు వేస్తూ తండ్రికంటే ముందుగా నడిచి కారు చేరుకున్నాడు రవి. ఫ్రంట్ డోర్ తెరిచి రవిని ఎత్తి లోపల కూర్చోబెట్టాడు రజనీకాంత్. సీటుపై నిలబడి అద్దంలో ఒకసారి నవ్వుతూ తన ముఖం చూసుకున్నాడు రవి. రజనీకాంత్ లోపలికి వచ్చి కూర్చుని, రవిని కూడా కూర్చోబెట్టి తిన్నగా ఆస్పత్రి కాంపౌండులోకి కారును నడిపి, ఒక ప్రక్కగా కారు పార్కుచేశాడు.

* * *

తలుపు శబ్దం విని తలుపు తెరిచి చూచిన శైలజ్రీ ఆశ్చర్యపోయింది ఎదురుగా ఉన్న వ్యక్తిని చూసి. అతని చేయి పట్టుకు నిలబడి ఉన్నాడు రవి. రవిని ఎత్తుకుంటూ,

"రండి లోపలకు" అంటూ లోనికి నడిచింది.

ఆమె వెంటనే వెళ్లి కుర్చీలో కూర్చున్నాడు రజనీకాంత్. అతనికి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ, "చాలా హఠాత్తుగా వచ్చారు" అంది శైలజ్రీ సంభాషణ మొదలుపెడుతూ. ఆమె ఒడిలో కూర్చున్న రవి ఆమె చెంపలకు తన చెంపను ఆనించాడు. ఆనందబాష్పాలు రాల్చుతూ శైలజ్రీ చెంపను తడిపేశాడు రవి.

"ఎందుకు, రవీ, ఏడుస్తున్నావు? తప్పుకదూ." రవి పొట్టిళ్లపై కారుతూన్న నీటిని తుడిచింది శైలజ్రీ. ఆమె మెడను గట్టిగా చుట్టేసి ఏడవడం మొదలు పెట్టాడు, సంతోషాతిరేకంలో మాటలు రాని రవి.

"తప్పు, రవీ. అలా ఏడవకూడదు. ఏదీ ఇలు చూడు" అంటూ అతని గడ్డం పట్టుకుని తనవైపుకు తిప్పుకుని ధారగా కారుతూన్న కన్నీటిని తుడిచింది. "ఎందు కేడుస్తున్నావు చెప్పు మరి."

"ఉంటానని వచ్చేశావెందుకు ఆ రోజున?"

సందిగ్ధంలో పడింది శైలజ్రీ.

"నీవు నిద్రపోయావు కాబట్టి వచ్చేశాను."

"ఇంకెప్పుడూ అలా చేయద్దు."

"అలాగే."

"నేను నీతోనే ఉండిపోతాను."

"అలాగే. మరి నువ్విక్కడ ఉండిపోతే నాన్నగారికి రవి ఎలా వస్తాడు?"

"నాన్నా ఇక్కడే ఉండిపోతారు." చటుక్కున జవాబిచ్చాడు రవి.

రూపు రేఖలు

చిత్రం—జి. వి. రమణ (సూర్యాపేట)

వెంటనే తల తిప్పి రజనీకాంత్‌ను చూచింది శైలజ్రీ. వినోదంగా తమనే తిలకిస్తున్న అతని కళ్లను ఎదుర్కొనలేక టపటపలాడాయి ఆమె కనురెప్పలు. రజనీకాంత్ అన్నాడు:

"మీరు వచ్చేసి నప్పటినుండి మీ కోపమే బెంగ పెట్టుకుని ఎప్పుడూ మీ దగ్గిరికి వెళ్దామనే వాడిగొడవ."

"రవిని తీసుకురమ్మని నేనే చెప్పాలనుకున్నాను మీతో. అతనిని వదిలి వచ్చేసినప్పటినుండి నా మనసు అతని చుట్టూ పరిభ్రమిస్తూంది. నన్ను వెళ్లిపోవద్దని అంతగా బ్రతిమాలుకున్నా నేను వచ్చేసినందుకు అతనికి చాలా బాధ కలుగుతుందని నాకు తెలుసు." ప్రేమలో మిళితమైన బాధ అది.

నిజంగానే రవిని వదిలి వచ్చిన దగ్గిరనుండి ఆమె మనసు మనసులో లేదు. ఎంతసేపు అతని బొద్దు స్వరూపం, ముద్దు మాటలే జ్ఞాపకం వస్తాయి. అమ్మ లేదని అతనం ఏడే ఆవేదన, తనను చూడగానే ఏడే

ఆమెను పదే పదే వేధించేవి. రవి 'అమ్మా' అని
స్తే ఏదో చెప్పలేని ఆనందం. అతని పిలుపులో
ృత ధారలు తన అంతరంగాన్ని ఏదో తెలియని
తితో తడిపివేస్తాయి. అతన్ని మళ్లీ మళ్లీ
, పదే పదే 'అమ్మా' అని పిలిపించుకోవాలనీ
ఉరకలు వేస్తుంది. అమ్మకోసం పరితపించే
న మాతృప్రేమను పంచిపెట్టాలనిపిస్తుంది.
ం లాభం? తనలో రేగుతున్న పంచలవన్నీ
తో చెప్పగలదు? ఎన్నోసార్లు తాతయ్య ఉంటే
గుండు ననిపించేది. కానీ నాలుగు గోడల మధ్య
న్న తన అంతరంగంలో తల్లిలేని రవిపట్ల
లే అనురాగాన్ని తాను ఎవరితో చెప్పగలదు?
ర్థం చేసుకునే వాళ్లు మటుకు ఎవరుంటారు? ం
టి ఆలోచిస్తున్నారు?''

పడింది శైలజ్రీ. తా నాలోచిస్తూన్న విష
జ్ఞాపకం వచ్చి సిగ్గుతో తల వంచుకుంది ఆమె.
దటిసారిగా శైలజ్రీ ఎంతో అందంగా అని
రజనీకాంత్‌కు.

అమ్మ నన్ను మళ్లీ పెళ్లి చేసుకొమ్మని
పెడుతూంది. రవి ఏమో మిమ్మల్ని మరవ
న్నాడు. నాలోని విశ్వాసాన్నీ, నా అదృష్టాన్నీ
కోడానికి వచ్చాను.'' శైలజ్రీ ముఖంలోకి
చూస్తూ కొంచెం ఉత్సాహంగానూ, కొంచెం అనుమానం
గానూ అన్నాడు.

అతను చెప్పింది విన్నదన్న మాటేగాని ఆమెకు అతని
సంభాషణ ఏమీ అవగాహన కాలేదు. కానీ, ఆమె ఏమి
చెప్పుతుందోనని ఆత్రతగా ఆమె వంక చూశాడు
ర నీకాంత్.

''జవాబు చెప్పండి.'' కొంచెం నిరుత్సాహంగా అన్నాడు
రజనీకాంత్.

''మీరు వన్నేమీ ప్రశ్నించలేదే? దేనిలో మీ
అదృష్టాన్ని పరీక్షించుకొన దలిచేరు?'' అమాయికంగా
అడిగింది శైలజ్రీ. నిజంగా ఆమెకు అర్థంకాలేదా అని
పరీక్షగా చూశాడు ఆమె ముఖంలోకి. కానీ ఆమెకేమీ
అర్థమైనట్లుగా తోచలేదు అతనికి. అలాగే ఆమె కళ్ల
లోకిచూస్తూ, కొంటెగా నవ్వుతూ, కుర్చీని టేబిల్‌కు
మరింత దగ్గిరగా ముందుకు లాక్కుని కూర్చుంటూ,

''అర్థంకాలేదా? అర్థమయే విధంగా అడగమం
టారా?'' అన్నాడు.

అతని చొరవకు భయం వేసింది ఆమెకు. అప్పటికి
గానీ ఆమెకు అసలు విషయం బోధపడలేదు. తల
దించేసుకుంది.

''నిస్సంకోచంగా అడిగెయ్యమంటారా?''

''అడగండి.'' నవ్వుతూనే సమాధాన మిచ్చింది.

''తెరచాప లేకుండా సాగే మా జీవిత నావలను ఒక
దరికి చేర్చే భాగ్యం కల్పిస్తారని . . .'' మాటలు
మధ్యలో ఆపివేసి ఆమె ముఖంలోకి పరీక్షగా చూస్తూ,
''అర్థమయిందా?'' అని కుతూహలంగా అడిగాడు.

''అయింది.'' కళ్లెత్తకుండానే జవాబిచ్చింది శైలజ్రీ.

''మీ నిర్ణయాన్ని ఎప్పుడయినా తెలపండి''
అంటూ లేచి నిలబడ్డాడు.

''కూర్చోండి.''

''మీ నిర్ణయాన్ని తెలిపాక వస్తాను'' అంటూ,
''పద, రవీ, ఇంటికి వెళ్దాం'' అన్నాడు రవితో.

''నేను రాను'' అంటూ గట్టిగా శైలజ్రీని వాటేసు
కున్నాడు. ఆమె స్త్రీ హృదయంలోని వాత్సల్యం పొంగి
పొరలింది. రవిని దించబోతే దిగలేదు.

''కూర్చోండి. నా నిర్ణయాన్ని ఇవాళే తెలుపుతాను''
అంది శైలజ్రీ.

''అయితే చెప్పండి.'' తిరిగి కుర్చీలో కూర్చున్నాడు
ఆమె వంక చూస్తూ.

''సమ్మతమే'' అంది శైలజ్రీ చూపులు మరల్చు
కుంటూ.

రజనీకాంత్ ఆనందానికి పట్టపగ్గాలు లేవు.

''నిజంగానా, శైలా!'' అంటూ ఆమె రెండు
చేతులూపట్టుకున్నాడు ఉద్రేకంగా. అయితే, ''పద,
మనింటికి వెళ్దాం.''

రవిని దింపి తాళంచెవి పట్టుకు వచ్చింది శైలజ్రీ.

''మళ్లీ వచ్చినప్పుడు కాఫీ ఇస్తానన్నావుగా!''

''అయితే కూర్చోండి. కాఫీ పట్టుకు వస్తాను.''

''ఫర్వాలేదులే. మనింట్లో తాగుదాం, పద.''

రజనీకాంత్ తనను ఏకవచనంలో సంబోధిస్తూంటే
ఏదో తెలియని ఆనందం ఉరకలు వేసింది ఆమెలో.
అతను చూపే సాన్నిహిత్యం ఆమె అంతరంగంలో అవ్యా
న్యతను రేపింది.

ముగ్గురూ బయటకు రాగానే గదికి తాళంవేసింది
శైలజ్రీ. రవిని చెరొక చేయి పట్టుకుని కారువద్దకు
నడిపించుకు వెళ్లారు. అతని ఉత్సాహానికి పట్టపగ్గాలు
లేవు. వాళ్లిద్దరి మధ్యన కారులో కూర్చున్న రవి ఏదో
వింత అనుభూతిని పొందాడు.

ఇంటిదగ్గిర కారు దిగి తలుపు కొట్టాడు రజనీ
కాంత్. సుభద్రమ్మగారు తలుపు తీశారు. అవిడ
వెనకాలే మంజులకూడా ఉంది. లోపలికి వస్తూనే,

''అమ్మా! నన్ను మళ్లీ పెళ్లి చేసుకోమన్నావు కదా.
రవి దృఢపరిచాడు సంబంధాన్ని. మరి నీకు నచ్చిందా.
ఈ కోడలు?'' అని అడిగాడు.

ఆశ్చర్యపోయారు మంజులా, సుభద్రమ్మగారూ. సిగ్గు
పడింది శైలజ్రీ. కొడుకు మనసు మార్చుకున్నందుకు
ఎంతగానో సంబరపడ్డారు సుభద్రమ్మగారు. మంజుల
సంతోషానికీ అంతులేదు. వాళ్లెవ్వరి సంతోషంతోనూ
అవసరం లేదు రవికి. తన కోరిక తీరింది. అమ్మ ఇంటికి
వచ్చింది. తన కంతే చాలు.

''కూర్చో, అమ్మా'' అన్నాడు రవి. అంతా కూర్చు
న్నారు.

రవి శైలజ్రీ ఒడిలో కూర్చుని,

''అమ్మా! మళ్లీ ఎప్పుడూ వెళ్లిపోవు కదూ''
అని గట్టిగా ఆమెను కౌగలించుకున్నాడు.

''ఉహుఁ! ఇటుపైన నీ దగ్గిరే ఉండిపోతాను''
అంది శైలజ్రీ మమత ఉప్పొంగగా. ★

మీ వయస్సు మించిన బలహీనతను పోగొట్టి
కోల్పోయిన వయస్సును ప్రసాదించు

స్పెషల్ రెజిసామ్రాట్

ఉచిత వివరములకు
శ్రీనాగార్జున మూలికా కుటీరం, తెనాలి-2

సపట్
మలాం

తామర, గజ్జి, దిడుము
పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను
పోగొట్టుటకు దివ్యమైనది.

SAPAT & CO., BOMBAY 2.
TEL.

ఏజంటు: ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్,
బకింగ్‌హాంపేట, విజయవాడ—2.